# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**పత్రికా ప్రకటన** **తేదీ.15.11.2025**

## ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ అధికారులతో ఇమిగ్రేషన్ విసా ఫార్నర్స్ రిజిస్ట్రేషన్ అండ్ ట్రాకింగ్ పై సమీక్షా సమావేశం నిర్వహించిన నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు

- **విదేశీయుల భద్రత దృష్ట్యా వారి గోప్యతకు భంగం కలుగకుండా పటిష్టమైన నిఘా ఉంచాలి... నగర పోలీస్ కమీషనర్.**

విదేశీ పర్యాటకుల రాకపోకలపై మరియు వారి కదలికలపై నిఘా వ్యవస్థ అయిన ఇమిగ్రేషన్ విసా ఫార్నర్స్ రిజిస్ట్రేషన్ అండ్ ట్రాకింగ్ విభాగం యొక్క పనితీరుపై ఈ రోజు పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.యస్ గారి అధ్యక్షతన ఐ.వి.ఎఫ్.ఆర్.టి.విభాగం మరియు పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ..... ప్రతి నెల మూడవ శనివారం దీనిపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని, మన జిల్లాకు పర్యటన నిమిత్తం వచ్చే విదేశీయులు ఏ హోటల్స్ లలో ఉంటున్నారు అనే విషయాలను ఆయా హోటల్స్ వారు తప్పనిసరిగా సంబంధిత పోర్టల్ లో వివరాలను నమోదు చేయాలని, చదువు నిమిత్తం వచ్చే వారి యొక్క వివరాలను సంబంధిత విద్యాసంస్థల వారు కూడా తప్పనిసరిగా సంబంధిత పోర్టల్ లో వివరాలను నమోదు చేయాలని తెలియజేశారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే విదేశీయుల గోప్యతకు భంగం కలగకుండా భద్రతను దృష్టి లో ఉంచుకుని పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ఎస్.హెచ్.ఓ.లకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేయడం జరిగింది. అదేవిధంగా కొత్తగా వచ్చిన ఇమిగ్రేషన్ అండ్ ఫార్నర్స్ యాక్ట్ -2025 పై అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారితోపాటు అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు, రూరల్ డి.సి.పి. శ్రీ బి.లక్ష్మీనారాయణ ఐ.పి.ఎస్.గారు, ఏ.సి.పి.లు శ్రీ దుర్గారావు గారు, శ్రీమతి స్రవంతి రాయ్ గారు, శ్రీ వెంకటేశ్వర రావు గారు, ఇన్స్పెక్టర్లు మరియు ఐ.వి.ఎఫ్.ఆర్.టి. సిబ్బంది పాల్గొన్నారు.